సావిత్రి కంబైన్స్

వింత సంసారం

దర్శకత్వం: సావిత్రి

నిర్మాతలు: శ్రీమతి సావిత్రి - దిడ్డి శ్రీహరిరావు



తా రా గ ణ ం :

జ గ్గ య్య	సా వి త్రి
నాగయ్య	మాలతి
రామమోహన్	రమాప్రభ
రాజబాబు	సంధ్యారాణి
సి. హెచ్. నారాయణరావు	విజయభాను
ప్రభాకరరెడ్డి	లీలారాణి
అల్లు రామలింగయ్య	భవాని
సాక్షి రంగారావు	రాధిక

సురేంద్ర కుమార్ (నూతన నటుడు)

సీతారాం, బొడ్డపాటి, మోహనదాస్, భూసారపు,
ఏడిద నాగేశ్వరరావు, ఈమని సుబ్బారెడ్డి, జెమిని బాలు,
శ్రీరంగనాథ్, ఖాదర్, ఉపేంద్ర, రామవరపు మొ॥వారు.

గెస్టు డైరక్టర్ : దాదామిరాసి

సావిత్రి కంబైన్సు

వింత సంసారం

కథ :
K. సుందరం

మాటలు :
ముద్దిపట్ల సూరి

సంగీతం :
కోదండపాణి

పాటలు :
కొసరాజు - దాశరథి

ఆర్ట్ :
బి. యస్. కృష్ణ

ఎడిటింగ్ :
A. దండపాణి

కెమేరా :
శేఖర్ - సింగ్

అసోసియేట్ డైరెక్టర్ :
దాసరి నారాయణరావు

దర్శకత్వం :

సావిత్రి

నిర్మాతలు : శ్రీమతి సావిత్రి, దిడ్డి శ్రీహరిరావు

—విజయ రిలీజ్

వింత సంసారం

ప్రతీయింటా, ప్రతీచోటా జరిగేవే మా సంసారంలో జరిగాయి. ఆయనకు ప్రిస్టేజి, ఆఫీసు తప్ప యింటి సంగతులు అక్కర్లేదు. యిద్దరు మగపిల్లలలో పెద్దవాడు ఎక్కౌంటెంటుగా పనిచేస్తున్నాడు. రెండవవాడు కాలేజీలో పి. యు. సి. చదువుతున్నాడు. వాడు కాలేజీకి వెడుతున్నానని చెబుతున్నాడేగాని, వాడి మీద నాకు నమ్మకం లేదు ఆయన పెద్ద యింగ్లీషు కంపెనీలో జనరల్ మేనేజరు. మాట్లాడితేచాలు కస్సుమంటారు. ఒకే ఒక కూతురు: కాలేజీలో చదువుతోంది. ఇక మా కోడలు ప్రభ నన్ను మనిషిని చూసినట్లు చూడదు ఈ రకరకాల మనసుల్లో నేను యిమడాలి. ఆయనకి లంచమన్నా, లంచాలుతీసుకునే మనుషులన్నా పరమఅసహ్యం. కష్టపడి పనిచెయ్యాలి, ఫలితం అనుభవించాలి అనేది ఆయన సిద్ధాంతం. ఆఫీసులో ఆయన చేసే పనికి అంతా మెచ్చుకొనేవారట. బోర్డు-ఆఫ్ డైరెక్టర్లు కూడా పొగిడేవారట. కాని మరియేమయిందో, ఉన్నట్టుండి ఒక రోజు-రిటైరయిపోయావు, ఇంటికి వెళ్ళిపో-అని ఆయన్ని ఆఫీసునుంచి పంపేశారు. మనిషి దిగాలుపడి సగమై యింటికి తిరిగొచ్చారు. ఆయన్ని ఓదార్చాను. ఓదార్చమని పెద్దవాణ్ని అడిగాను. కాని వాడు ఓదార్చడానికి కూడా తండ్రి దగ్గరకు రాలేదని తెలిసింది. కారణం ఎవరు ?

చిన్నవాణ్ని కాలేజీ నుంచి సస్పెండ్ చేశారు. ఎందుకని ?
ఉద్ధరిస్తుందనుకున్న కూతురు పరారయింది. ఏమయినట్టు?
పెద్దవాణ్ని పోలీసులు అరెస్టు చేశారు. ఎందుకని ?
ప్రిస్టేజీ-ప్రిస్టేజీ అని తలబాదుకున్న ఆయన తల నేలకొరిగినంత పనయింది. ఆవేశంతో రక్తం కక్కుకున్నారు. డాక్టరు ఆపరేషన్ చెయ్యాలని సలహా యిచ్చాడు. చిన్న గాజుపెంకు గ్రుచ్చుకుంటేనే తట్టుకోలేని ఆయన, ఆపరేషన్‌కు తట్టుకోగలరా? ఆపరేషన్ వద్దని ఏడ్చాను. కాని ఆయన వినిపించుకోలేదు. ఆస్పటల్‌కి బయలుదేరారు. బయలుదేరిన దగ్గరనుంచి అన్నీ అపశకునాలే. ఏం జరుగుతుందో ? ఏమవుతుందో ?........నా సంసారం చూస్తే, నాకంతా భయంగా, గందరగోళంగా ఉంది. మీరయినా దయతో వచ్చి నాకు ధైర్యము చెప్పగలరని ఆశిస్తూ వ్రాస్తున్నాను.

ఇట్లు
మీ

పాటలు

పాట 1 రచన : కొసరాజు

పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి అండ్
పిఠాపురం నాగేశ్వరరావు

మురళి : హల్లో ! బుల్ : బుల్ !
బుల్ బుల్, బుల్ బుల్
బ్యూటీ ప్యారీ రావే రావే !
నా కళ్ళలోన మెరిసే స్టారువు నీవే నీవే
వయ్యారివే, మిటారివే, బలె బలె
పక్కా కిలాడివేయ్యా !

రాణి : అయ్యో ! నో, నో !
నో నో, నో నో,
రానే రాను, పాపి, పాపి !

మా నానున్నాడు అవతల,
ఏమిటి హర్రీ బర్రీ !
గల్లంతుగా వాగేవుగా
పోపో మిస్టర్ చాటుగా !

మురళి : నాన్నా ! మీనాన్నా ! మీ నాన్నుంటే
నాకేమి భయం
రాణీ, నారాణీ, నువ్ లవ్ చేస్తేనే
యిస్తాను ప్రాణం హాయ్ ॥నాన్నా॥

రాణి : అవ్వు గివ్వు కైవుకాస్త దింపుతాడూ
నీ వీపు వాగా సాపుచేసి పంపుతాడూ ॥అవ్వు॥

మురళి : చిరాకు పడకే చిట్టెమ్మా
గిరాకి ఏమిటో చెప్పమ్మా

రాణి : చాల్లే నోర్మూయ్ సంతోషించా
టా టా టా టా. ॥హల్లో॥

మురళి : నీ కోసమొచ్చానే, నినుజూచి మెచ్చానే
నీకాళ్ళమీదపడి వుంటానే
ఓయ్ ! నీవేమి చెప్పినా వింటానే
హాయ్ ! నీవేమి చెప్పినా వింటానే

రాణి : యిక తగ్గమంటాను
దయచెయ్యమంటాను ॥యిక॥

మురళి : పోనంటె పోను, పోను
ఏమన్న వదిలిపోను........ ॥పోనంటే॥

రాణి : నువ్వు మోడివేసేనూ
నువ్వు మోడివేసేనూ
నీ దుమ్ము దులుపుతాడు

మురళి : నామీద దయలేదా
నేనంటే సరిపోదా !.... ॥నీ కోసం॥

రాణి : మెడబట్టి గెంటుతాను

మురళి : పోనంటె పోను, పోను ॥మెడ॥

రాణి : ఫో ! ఫో !

మురళి : ఆఁ .. ఆహా !

రాణి : పో ! పో !

మురళి : ఊఁ ! ఉహూఁ.... !

పాట 2 రచన ; దాశరధి

పాడినవారు : బాలసుబ్రమణ్యం, పి. సుశీల

సావిత్రి : కోనసీమ పల్లెలోన గొప్పవారి ఇంటిలోన
పాపలాంటి మనసున్న బాబుగారు
ఏ అన్నెమూ, పున్నెమూ ఎరగనివారు
ఎవరయ్యా! వారెవరయ్యా! ॥ఎవరయ్యా॥

పద్మనాభం : కోనసీమ పల్లెలోన,
గొప్పవారి ఇంటిలోన
గోవులాంటి ఇల్లాలు ఉందమ్మా
ఏ అన్నెమూ, పున్నెమూ ఎరిగదమ్మా
ఎవరమ్మా! ఆమెవరమ్మా ॥ఎవరమ్మ॥

సావిత్రి : ముచ్చటైన మొదటి రాత్రి
మోమైనా చూడలేదు
వదకైన చేరలేదు
ముద్దుమాట లాడలేదు.... ॥ముచ్చటైన॥
పిల్లగా సిగ్గుపడి, చల్లగా జారాడు
మూలన కూచొని, కునికిపాట్లుపడ్డాడు ॥ఎవ॥

పద్మనాభం: మొదటి రాత్రి ముచ్చట్లు
ఏ బడిలో నేర్పలేదు
ఇల్లాలి సరసాలు
ఏచోటా చదవలేదు.... ॥మొదటి॥
వలచీ వలపించే, చెలియలేదు నేటిదాక
అందుకే గదిలోన కునికిపాట్లు పడ్డాడు
ఎవరమ్మా ఆమెవరమ్మా ! ॥కోనసీమ॥

సావిత్రి : చుక్కతో నెలవంకను చూడలేదా! ఉహూ
చిలుకను గోరింక పిలుచుకోదా !
కలువతో తుమ్మెద కలుసుకోదా....ఆఆఆ
కలువతో తుమ్మెద కలుసుకోదా !
వాటిని చూసైనా తెలుసుకోలేదా : ॥ఆహా॥

పద్మనాభం : శివుడు తన సగము పార్వతికిచ్చాడు
తిరుపతి వెంకన్న ఇరువురినీ వలచాడు
॥శివుడు॥
విష్ణువు శ్రీదేవిని వెంట నిలుపుకున్నాడు
పద్మనాభుడు తనసతిని మనసులోన
దాచాడు

సావిత్రి : శ్రీమద్రమారమణ గోవిందో హాయి
ఎవరయ్యా ! వారెవరయ్యా !

పద్మనాభం : నేనమ్మా ? అతడు నేనమ్మా !

పాట 3 రచన : దాశరధి

పాడినవారు. పి. సుశీల, కౌసల్య&కోరస్

సాకి : ఆది దంపతులు మీరు
సీతారాములు మీరు
పుణ్య దంపతులు మీరు
కలకాలం వర్ధిల్లాలి....ఆ .. ఆ ఆ

పల్లవి : పెద్దలే జరిపారు మీపెళ్ళి ఆనాడు
పిన్నలము జరిపేము ఈపెళ్ళి ఈనాడు ॥పెద్ద॥

చరణం : అందరికీ మీజంట ఆదర్శం కావాలి
ఇంటింట మీ మంచి చెప్పుకోవాలి ॥అందరి॥
మేమంత అది విని మురిసిపోవాలి
చిరకాలం మీ ఆశలు వర్ధిల్లాలి
చిరకాలం మీ ఆశలు వర్ధిల్లాలి ॥పెద్దలే॥

సావిత్రి : నా స్వామి మనసులో నాకు చోటుంది
లోకాన ఇకనాకు లేనిదేముంది....ఆ(ఆ(ఆ
॥నా స్వామి॥

నా స్వామి పాదాల నా జీవితం
కావాలి, కావాలి నవపారిజాతం ॥నా స్వామి॥

పల్లవి : సీతమ్మ రామయ్య కల్యాణమే
లోకాన అందరికీ వైభోగమే ॥సీతమ్మ॥

చరణం: యే వేళ యిరువురిది ఒక ప్రాణమే
రామయ్యదొకమాట ఒకబాణమే ॥యేవేళ॥
ఆలూ మగలా సరదాలు
రోజూ రోజూ వేడుకలు ॥ఆలుమగ॥
మీకూ, మాకూ పండుగలు ॥సీతమ్మ॥

పాట 4 రచన : దాశరధి

పాడినవారు : ఘంటసాల

పద్మనాభం : నా కంటి పాప_నా యింటి దీపం
నా కంటి పాప_నా యింటి దీపం
ఆనాడు, ఈనాడు, యేనాడు నీవే

నీకంటనీరు నే చూడలేను
హృదయాన జ్వాల రగిలేనులే
హృదయాన జ్వాల రగిలేనులే

1 చరణం : కష్టాలనన్ని సౌఖ్యాలు చేసి
కన్నీటినంతా పన్నీరు చేసే
కులకాంత వాడిలో తలవాల్చగానే
కులకాంత వాడిలో తలవాల్చగానే
స్వర్గాలు భువిపై వాలేనులే ॥నా కంటి॥

2 చరణం : అడ్డాలలోన బిడ్డలేగాని
పెరిగేరు వారు మరిచేరు మనను
ముంచేరు మనను
వయసైనవారు కోరేటి మమత
కరువాయె మనకు బరువాయె బ్రతుకు
కరువాయె మనకు బరువాయె బ్రతుకు
చల్లంగ చూచే ఇల్లాలితో
ఈ లోకాన ఎవరూ సరిరారులే ॥చల్లంగ॥
నాలోన సగమై నా ప్రేమ జగమై
నా తోడు నీడై నిలిచేవులే
నాకంటి పాప-నా యింటి దీపం
ఆనాడు, ఈనాడు, యేనాడు నీవే
నీకంట నీరు నే చూడలేను

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-2. ఫోన్ : 7064

సాంకేతిక నిపుణులు :

మేకప్	: పీతాంబరం, చక్రపాణి, భక్తవత్సలం, కోటేశ్వర రావు, కృష్ణ, తంగప్పన్
నృత్యాలు	: తంగరాజ్
దుస్తులు	: బాబూరావు, వెంకట్రావు
సెట్స్	: రామస్వామి
రికార్డింగ్ అండ్ రీ రికార్డింగ్	(విజయా గార్డెన్సు) ఎ. ఆర్. స్వామినాధన్
అవుట్‌డోర్ యూనిట్	: శ్రీ సావిత్రి ప్రొడక్షన్స్ అవుట్‌డోర్ యూనిట్
ప్రెస్ పబ్లిసిటి	: విజయా పబ్లిసిటీస్
పబ్లిసిటి	: కళానికేతన్
ప్రోసెసింగ్	: సి. కన్నప్పన్
స్టూడియో	: ఏ. వి. యమ్.
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	: పురుషోత్తమరెడ్డి
ప్రొడక్షన్ మేనేజరు	: పి. సుబ్రమణ్యం
ఆపరేటివ్ కెమెరామేన్	: సి. ఎస్. శేఖర్ B. Sc.
అసిస్టెంటు డైరెక్టర్స్	: సి. కె. మణివన్నన్, జి. సత్యనారాయణ
హేర్ డ్రెస్సింగ్	: సరస్వతమ్మ

స హా య కు లు

సంగీతం	: నాగరాజన్
ఎడిటింగ్	: గౌతమరాజు
ఆర్ట్	: డి. వెంకటేశ్వరరావు
దుస్తులు	: బాబు, సత్యం
మేకప్	: సత్యనారాయణ
జూ॥ ఆర్టిస్ట్స్ సప్లయర్స్	: రాము, భీముడు, తిరపతి
ప్రొడక్షన్ డ్రైవర్స్	: రాము, జోసఫ్, రాజు
ప్రొడక్షన్ అసిస్టెంట్సు	. వెంకటేశ్వరరావు, గోపాల్, నారాయణ.

సంగీతం: కోదండపాణి కెమెరా: శేఖర్-సింగ్
మాటలు: మద్దిపట్ల సూరి
పాటలు: కొసరాజు-దాశరథి
కళ: బి. యన్. కృష్ణ
కూర్పు: ఎ. దండపాణి
నృత్యాలు: తంగరాజ్
అసోసియేట్ డైరెక్టర్: దాసరి నారాయణరావు





